THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎస్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ.

సంవత్సరానికి రు 27-00
అర్ధ సంవత్సరానికి „ 14-00
3 నెలలకు „ 7-00
విడికాపీ 7 పైసలు
ఆదివారం సంచిక 10 „
మూడునెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

సంపుటి 18 సంచిక 67 • హైదరాబాదు 11 మార్చి, 1965 గురువారం 4 పేజీలు 7 పైసలు • స్థాపితం: 1926 రి. నెం. H 92

10 2184

కొత్తగూడెం థర్మల్ కేంద్ర తొలిదశ ముందు జూన్ నాటికి పూర్తికాగల అవకాశం

కొత్తగూడెం, మార్చి 10

కొత్తగూడెంలో నిర్మించ ఉద్దేశించిన, 120 మెగావాట్. ఉత్పాదక శక్తిగల థర్మల్ విద్యుచ్ఛక్తి కేంద్రం తొలిదశపని సంవత్సరం జూన్ నాటికి పూర్తికానున్నది. ఈ విషయాన్ని ప్రాజెక్టు అధికారి ఒకరు సోమవారం పత్రికలవారికి వివరించిన కొందరు పత్రికా ప్రతినిధులకు తెలియచేశారు. ఈ ప్రాజెక్టు రెండవదశ 1967లో పూర్తి అయినప్పుడు ఉత్పాదనశక్తి 240 మెగావాట్స్‌కు పెరుగుతుంది.

పంచవర్షాంగదళం విషయంలో కేంద్రప్రభుత్వ వైఖరి యథాతథంగా కొనసాగుదల

లోకసభలో హోంమంత్రి శ్రీ నందా స్పష్టీకరణ

ప్రధాన మంత్రితో కామరాజ్ భేటి

న్యూఢిల్లీ, మార్చి 10

ప్రధాని లాల్ బహద్దుర్ శాస్త్రి నిన్న కాంగ్రెస్ అధ్యక్షులు కామరాజ్‌ను కలిశారు. వీరి సమావేశము ముప్పది నిముషాలసేపు జరిగింది. ఈ ఇద్దరు నాయకులు ఇటీవలి యెన్నికల దృష్ట్యా కేరళ రాజకీయ పరిస్థితి భావి సమస్యను చర్చించారు.

పశ్చిమ గోదావరి జిల్లాలో బియ్యం సేకరణ

తాడేపల్లిగూడెం, మార్చి 10

ఏప్రిల్ మొదటి తేదీనుండి భారత ఆహార కార్పొరేషన్ పశ్చిమ గోదావరిజిల్లాలోని ఏడు కొనుగోలుప్రాంతాలనుండి వడ్ల వ్యాపారాన్నిచేసే కమీషన్ ఏజెంట్లు కార్పొరేషన్‌కు బియ్యము కొని సరఫరా చేస్తారు. దాదాపు 15 వేలబస్తాల అక్కుళ్ళు మరియు ఉప్పుడు బియ్యం ఇక్కడినుండి కన్నూర్‌కు పంపబడినవి.

ప్రభుత్వం గడచిన నాల్గునెలల్లో పశ్చిమ గోదావరి జిల్లానుండి 68848 టన్నుల బియ్యాన్ని కొనగా, ఇందులో 54188 టన్నులు కేరళకు 14142 టన్నులు మద్రాస్‌కు 5745 టన్నులు మైసూర్‌కు 10141 టన్నులు సెంట్రల్ స్టోర్స్‌కు 1254 టన్నులు హైదరాబాదుకు 2162 టన్నులు చిత్తూరుకు 893 టన్నులు నెల్లూరుకు 90 టన్నులు అనంతపూర్‌కు పంపబడినవి.

'కేరళలో గెల్చిన డిటెన్యూలు విడుదల చేయబడరు'

న్యూఢిల్లీ, మార్చి 9

కేరళ మధ్యంతర ఎన్నికలలో గెలుపొందిన అతివాది కమ్యూనిస్టుల్ని నిర్బంధం నుండి విడుదలచేసేమాటేలేదని ఈవేళ లోకసభలో హోంమంత్రి శ్రీ జి ఎల్. నందా స్పష్టపరిచారు.

కేరళలో డిటెన్యూలను గురించి కేంద్ర ప్రభుత్వం కొత్త ఉత్తర్వులను జారీ చేసినవిషయమై నేడు లోకసభలో అనేక ప్రశ్నలు వేశారు. అంతకు పూర్వం శ్రీ నందా కేంద్రం కొత్త ఉత్తర్వులపై ఒక ప్రకటనచేయకూడా. కేరళ మధ్యంతర ఎన్నికలకూ అతివాద కమ్యూనిస్టుల నిర్బంధాలకూ ఏమీ సంబంధంలేదని శ్రీ నందా తెలిపారు. దేశవ్యాప్తంగా అతివాద కమ్యూనిస్టుల్ని అరెస్టుచేయ నిర్ణయించినప్పుడు కేరళ ఎం.ఎల్.ఎ.లు కొందరిని అరెస్టు చేయవలసివచ్చే సంగతి ప్రభుత్వానికి తెలుసు. ఆనాడు తీసుకోవలసివచ్చిన ఆ చర్యకు ఇప్పుడు ప్రాధాన్యమేమీలేదని శ్రీ నందా అన్నారు.

కేరళలో ఏ ప్రతిపక్షమూ లేదా కొన్ని ప్రతిపక్షాలుకలిసిగాని ప్రభుత్వం ఏర్పాటుచేసే వీలులేకుండాఉండేందుకే కొత్త డిటెన్షన్ ఉత్తర్వులు జారీఅయినవా అని ఎన్. ఎం. బెనర్జీ ప్రశ్నించారు. శ్రీ నందా ఈ సందేహాన్ని నిరాకరించారు. ఎన్నికలే కాకుండా భారత ప్రభుత్వానికి ఇతర బాధ్యతలు కూడా ఉన్నాయనీ, ఆ బాధ్యతల వల్లనే కొత్త ఉత్తర్వులు జారీచేసిందని శ్రీ నందా పేర్కొన్నారు.

ప్రతిపక్షాలవారు వేసే కొన్ని ప్రశ్నలకు అప్పుడు వారువాడిన పదాలకు అభ్యంతరాలుతెలుపుతూ కాంగ్రెస్ సభ్యులు ఆక్షేపణలుతేగా లోకసభలో వాగ్వివాదాలు కరతాళధ్వనులు చెలరేగి గందరగోళస్థితి ఏర్పడింది.

హోంమంత్రికి ఉన్మాదం ఏర్పడిందని కమ్యూనిస్టు సభ్యుడు మహ్మద్ ఎలియాస్ వ్యాఖ్యానించాడు. ఇదుకు సభాపతి, కొందరు కాంగ్రెస్ వారు అభ్యంతరం చెప్పారు. యీ వ్యాఖ్యానాన్ని ఉపసంహరించుకోకుంటే సభనుండి పంపించవేయాల్సి వస్తుందని స్పీకర్ హెచ్చరించగా మహ్మద్ ఎలియాస్ తన వ్యాఖ్యను ఉపసంహరించుకున్నాడు. హోంమంత్రి కొన్ని విమర్శల్ని ఉపసంహరించుకోవాలని శ్రీ దినేశ్ భట్టాచార్య (సమ్యూ) పట్టుబట్టగా స్పీకర్ ఆతనిని బైటికెళ్ళిపోవలసిందిగా ఆదేశించారు.

భారతదేశంలోని ఇంగ్లీషుభాష

ప్రపంచంమొత్తంలో ప్రామాణికముగాఉన్నదని డా. ఆర్థర్ కింగ్

హైదరాబాదు, మార్చి 10

ప్రస్తుతం భాషాపరిస్థితి బహు విచిత్రముగా మారుతుందని, త్వరలోనే అమెరికన్ ఇంగ్లీషుకంటె భారతీయ ఇంగ్లీషు ప్రపంచ మొత్తంమీద ప్రామాణికంగా స్వీకరించబడుతుందనీ బ్రిటిష్ కౌన్సిల్ (లండన్) కి చెందిన విద్యాకంట్రోలర్ డా॥ ఆర్థర్ కింగ్ అన్నాడు. సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లీషులో ఒక ఉపన్యాసమిస్తూ 'ఆధునిక ప్రపంచంలో ఆంగ్లభాష' అనే విషయంపై డా॥ కింగ్ మాట్లాడాడు.

"భారతీయులు ఇంగ్లీషు మాట్లాడేప్పుడు జాగ్రత్తగా ఎక్కడ నొక్కి ఉచ్చరించాలో అక్కడ నొక్కుతూ స్పష్టంగా పలుకుతూ, పదాలకూర్పు అతిస్పష్టంగా తెలిసేట్టు, ఎదుటివాడికి అర్థం అయ్యేవిధంగా భారతీయ ఇంగ్లీషు ఒక స్వరూపాన్ని దాల్చుకొంది. చివరకి బ్రిటన్‌లోకూడా ఇంగ్లీషును ఇంత స్పష్టంగా, ఇంత చక్కగా ఉచ్చరిస్తూ మాట్లాడేవారు అరుదు. అందుచేత భారతీయ ఇంగ్లీషు భాషా ప్రభావ కారణాలవల్ల ఉత్తమంగా రూపొందింది. ప్రపంచములో గౌరవి చబడుతూవుంది" అని కింగ్ చెప్పాడు.

భాషఅనేది ప్రజావసరాల కనుగుణముగా మారుతు వుపయోగపడుతు వుంటే సజీవంగా వుంటుందనీ ఇంగ్లీషు భాషకుకూడా స్వరూపం కందనీప్పటికప్పుడుఅదిలభించిన ప్రతిచోటనుండి కొత్త కొత్త పదాలను, ప్రయోగాలను స్వీకరించి వృద్ధిచేయడుతూ ప్రపంచ భాషగా మారిందనీ ఆయన అన్నాడు. భారతీయ ప్రజలుకూడా అలాగే మిగతా భాషలనుండి పదాలను, ప్రయోగాలను స్వీకరించి తమ భాషలను విస్తృతం చేసుకోవ్వవనన్నాడు. కేవలం అనువాదం చేసుకోకుండా సాహిత్యక భాషాసంప్రదాయము చేసుకోవడం పరిణామ మార్గమన్నాడు.

భారతీయ ప్రజలు మతం - తత్వం, సాహిత్యంపై భావాలు అభిప్రాయాలు తెలుసుకోవాలిఅంటే తమ చిత సంస్కృతి సాహిత్యాలను తెలుసుకోవాలని డా॥ కింగ్ పేర్కొన్నాడు. ఇంగ్లీషు ఈ దేశంలో రెండోభాషగా పరిణమిస్తే కార్యక్రమాలపాలు ఉద్యోగాలు కష్టమవుతాయని డా॥ కింగ్ పేర్కొన్నాడు.

రాష్ట్రప్రభుత్వ పరిశీలన

శాసనసభలో మద్యనిషేధశాఖ పద్దులను ప్రవేశపెడుతూ మంత్రి అప్పారావు వెల్లడి

హైదరాబాదు, మార్చి 10

మద్యపాననిషేధము గురించి చేక్ చంద్ కమిటీసిన సిఫార్సులు ప్రభుత్వ పరిశీలనలోవున్నాయని ఆబ్కారీ శాఖా మాత్యులు శ్రీ ఎమ్.ఆర్.అప్పారావు శాసనసభలో తెలియచేశారు.

1.27కోట్ల రూపాయల పద్దును ప్రవేశపెడుతూ నిషేధ ఆమలుపరచటలో ప్రభుత్వం శక్తివంచనలేకుండా కృషిచేస్తున్నదని మంత్రి తెలియచేశారు.

ఆంధ్రప్రాంతములో మరో రెండు సారాపాలీలోన కార్యక్షేత్రాలు ప్రారంభించబడతాయని తెలియచేశారు.

1964-65 అబ్కారీ సంవత్సరానికి గాను నీరాదుకాణాల వేలము వల్ల 91064 లక్షలు, సేధీదుకాణాల వల్ల 5.21కోట్లు, సారాదుకాణాల వేలము వల్ల 1.17 కోట్లు ఆదాయము వచ్చిందని మంత్రి శ్రీ ఎం.ఆర్. అప్పారావు తెలియచేశారు.

1964-65లో గీతపనివారలసంఘాలకు గతసంవత్సరంలోకన్నా సుమారు నూరుదుకాణాలను ఎక్కువగాగుత్తకు ఇచ్చామని మంత్రిఅన్నారు.

తెలంగాణా ప్రాంతంలో అబ్కారీ ఆదాయము గత రెండు సంవత్సరాల్లో 2 కోట్ల మేరకు తగ్గిందం మిగతా ఆదాయాన్ని తమూ స్వరగా వసూలు చేయాలని ఆదేశాలిచ్చామనిచెప్పారు.

నీరాదుకాణాలను వేలం వేసే పద్ధతి వల్ల దొంగసారా కాయటము తగ్గిందటూనే ఏటికేటికి పెరుగుతుందని మంత్రి అన్నారు.

దిగువసీలేరు విద్యుచ్ఛక్తి పథకానికి రష్యా సహాయం

ప్రాజెక్టు స్థలానికి రష్యన్ ప్రతినిధివర్గం పయనం

హైదరాబాద్, మార్చి 10

దిగువ సీలేరు ప్రాజెక్టుకు కావలసిన యంత్రసామగ్రిని సంఘటనచేసే విషయమై పరిశీలన చేయటానికిగాను ఒక రష్యన్ ప్రతినిధివర్గము మొన్న హైదరాబాదు చేరుకొంది. వీరంతా విద్యుచ్ఛక్తిబోర్డు అధ్యక్షులు శ్రీ జె. వి. నరసింగరావు తదితర ఇంజనీర్లను కలిసి చర్చలు జరపారు.

ముఖ్యమంత్రిని, విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి శ్రీ ఎస్. సుబ్బారెడ్డినికూడా కలిసి సంప్రదించారు.

ఈ ప్రతినిధివర్గము నిన్న సీలేరు ప్రాజెక్టు స్థలాన్ని సందర్శించి వెళ్ళింది. అక్కడ పరిశీలన జరిపిన తర్వాత కావలసిన యంత్రపరికరాల గురించి నివేదిక సమర్పిస్తారు.

వచ్చే సంవత్సరము గోధుమ విధానం

నిర్ణయానికై సంప్రదింపులపూర్తి

న్యూఢిల్లీ, మార్చి 10

వచ్చే సంవత్సరపు గోధుమ విధానాన్ని నిర్ణయించడానికై గోధుమ పండించే రాష్ట్రాల ముఖ్యమంత్రులతో కేంద్ర ప్రభుత్వం నిన్న సంప్రదింపులు పూర్తి చేసింది. గోధుమ విషయమయి కొద్దిరోజులలో కేంద్ర ప్రభుత్వ విధానం ప్రకటింపబడుతుంది.

ఈ సమావేశానికి పంజాబ్ మధ్యప్రదేశ్ రాజస్థాన్ ముఖ్యమంత్రులు బిహార్ వ్యవసాయమంత్రి హోదాలో నారు, ప్రధాని లాల్ బహద్దుర్ శాస్త్రి అధ్యక్షత వహించారు. కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి సి. సుబ్రహ్మణ్యం, హోంమంత్రి నందా, ఆర్థిక మంత్రి కృష్ణమాచారి ప్లానింగ్ కమిషన్ డిప్యూటి చైర్మన్ అశోక్ మెహతా ప్లానింగ్ కమిషన్ సభ్యుడు డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు ఈ చర్చలలో పాల్గొన్నారు.

రాష్ట్రీ అసెంబ్లిచే రెండు సవరణ బిల్లుల ఆమోదం

హైదరాబాదు, మార్చి 10

నేటి సాయంత్రం యిక్కడకొద్దిసేపు సమావేశం జరిపిన రాష్ట్రశాసనసభ రెండు సవరణ బిల్లులను ఆమోదించి మూడవదానిని పార్లమెంటరీ పరిశీలనకు పంపినది.

ఈ బిల్లులలో ఒకటి ఆంధ్రప్రదేశ్ (ఆంధ్రప్రాంత) టెనెన్సీ చట్టం 1956 కు సవరణ. ఈసవరణద్వారా ప్రధాన చట్టంక్రింద కౌలు పరిమితి తీరేవరకు కానీ, తిరిగి సమన్వయ కౌల్దార్ చట్టం రూపొందించబడేవరకు కౌలుదారులకు రక్షణ కలుగజేయటానికి ఉద్దేశించబడినది.

రెండవ బిల్లు 1956 సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ (తెలంగాణాప్రాంతం) టెనెన్సీ మరియు వ్యవసాయభూములు చట్టంలోని 50 సెక్షన్ బి. లో ఒక సంవత్సరం సరుకును మూడు సంవత్సరములవరకు పొడిగించేదుకు ఉద్దేశించబడినది.

గోవానుమహారాష్ట్రలో విలీనం చేసేందుకు తక్షణ చర్యకువిజ్ఞప్తి

బొంబాయి, మార్చి 10

గోవాను మహారాష్ట్రలో విలీనం చేసేందుకుగాను "తక్షణ" చర్యలుగయికొని రాజ్యాంగాన్ని సవరించాలని కేంద్ర ప్రభుత్వానికి, పార్లమెంటుకు మహారాష్ట్ర ఉభయసభలు నేడొక తీర్మానంలో విజ్ఞప్తిచేశాయి.

మహారాష్ట్రలో గోవా విలీనానికి గురించి ముఖ్యమంత్రి వి. పి. నాయక్ చే ప్రతిపాదించబడిన అధికార తీర్మానముపై చర్చజరిపేందుకు శాసనమండలి, శాసనసభ ఉరోజు ప్రత్యేక సమావేశాలు జరిపి తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించాయి.

మహారాష్ట్రలో గోవా విలీనం గురించి తమతో మహారాష్ట్ర ప్రభుత్వము సంప్రదించనందుకు మైసూరు ముఖ్యమంత్రి విచారాన్ని తెలియచేశారని, ఇదిచాలా ముఖ్య సమస్యగని వారు అభివర్ణించారని తెలుగూరు వార్త తెలుపుతున్నది.

గోవా విలీన విషయంలో కేంద్రానికి, పార్లమెంటుకు మహారాష్ట్ర ఉభయశాసనసభలు చేసిన విజ్ఞప్తివల్ల భారతీయ జనసంఘ నాయకుడు శ్రీ రామదాస్ కలాన్‌కర్ తమ హర్షాన్ని వెల్లడించారు.

బియ్యంలో రాళ్ళపొడికల్తీ పోలీస్ కోసమట!

రాళ్ళఫ్యాక్టరీల విషయంలో అసెంబ్లీలో సభ్యుల ప్రశ్నలపరంపరకు శ్రీ బలరామిరెడ్డిజవాబు

హైదరాబాద్, మార్చి 10

బియ్యాన్ని పాలిష్ చేయడానికి మాత్రమే రాళ్ళపొడి వాడుతున్నారని ఈ పొడి ఆరోగ్యానికి భంగకరమయ్యే పక్షంలో రాళ్ళపొడి వాడే బియ్యం మిల్లర్లపై చర్య తీసుకొనవలసివచ్చిన గుంటూరు పట్నాన్ని గోదావరి జిల్లా కలెక్టర్లకు ఆదేశాలివ్వబడిన వని రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి నిన్న శాసనసభలో తెలిపారు

గుంటూరు, తాడేపల్లిగూడెము లందు బియ్యంలో రాళ్ళపొడి కలుపబడుతున్నది. ఇది ఒకశాతముకన్నా ఎక్కువ కలుగరూడదని, ఈ పొడిని వాడరాదని ఉత్త్వ చేయాలని శాసనసభ్యులు కోరేపక్షంలో ప్రభుత్వం అ విధంగానే చేయగలదని వ్యవసాయ మంత్రి సూచించారు.

సదరు ఇద్దరు ప్రతిపక్ష సభ్యులు ప్రవేశపెట్టిన స్వల్పవ్యవధి ప్రశ్నపై వ్యవసాయ మంత్రి మాట్లాడారు. బియ్యాన్ని కల్తీచేసి బరువుపెంచడానికి కాక పాలిష్ పెట్టడానికే ఈ రాయి పొడి వాడబడుతున్నదన్నారు. సభ్యులు ఈ సమాధానానికి సంతృప్తి చెందక రాళ్ళపొడిని గూర్చి రసాయనిక పరీక్ష జరిపించి అది ప్రజారోగ్యానికి భంగకరమో కాదో తేల్చాలని అప్పటివరకు బియ్యం మిల్లులు రాతిపొడిని కలుపడాన్ని నిషేధించాలని కోరారు.

బియ్యంలో రాళ్ళపొడి కలుపడాన్ని మంత్రి సమర్థిస్తుండటం ఇది వారి సంతోషానికే జరుగుతున్నదని భావించవచ్చా? దీని స్వతంత్ర నాయకుడు జి లక్ష్మీనాయుడు ప్రశ్నించాడు. రైస్ మిల్లర్లు అలా పాలిష్ తమ మీదనే రుద్దవద్దన్నారు అని మంత్రి అన్నారు.

బియ్యం పేరుతో రాళ్లను రాళ్ళపొడిని కలిపి వర్తకులు అమ్ముతుంటే ప్రభుత్వము ఏమి చేస్తున్నదని కృష్ణ (కమ్యూనిస్టు) ప్రశ్నించాడు. బియ్యంలో బ్రాతు విదేశీ (ఇతర) పదార్థం ఉండవచ్చని ప్రస్తుతపు బియ్యం ఉత్త్వ అనుమతిస్తున్నదని ఈ పొడి ఆరోగ్యానికి భంగకరమో కాదో ప్రభుత్వము పరిశీలించుతున్నదన్నారు మంత్రి.

బరువును పెంచడానికి బియ్యంలో రాళ్లపొడి కలుపుతున్నారని శ్రీ పి. వెంకటేశ్వర్లు ప్రతిపక్ష నాయకుడు అన్నారు.

స్పీకర్ బి. వి. సుబ్బారెడ్డి కల్తీ చేసుకుంటే కొత్త పద్ధతిని వ్యాఖ్యానించారు. పూర్వం బియ్యంలో అవిపే పళ్లను ఇప్పుడు బియ్యము శైలిలోని గోవ్యతనం ఆపిపేర్కొన్నది

ఆంధ్ర నృత్య నాటక బృందానికి అభినందనలు

హైదరాబాదు, మార్చి 10

వేసవి నాట్యోత్సవాలలో ఒక భాగంగా శ్రీ సి దేంద్ర కళా క్షేత్రం వారు ఢిల్లీలో మార్చి 9వ తేదీ ఉషా పరిణయం అనే కూచిపూడి నృత్య రీతిలో ఒక నృత్య నాటకాన్ని ప్రదర్శించారు యీ ఉత్సవాల నిమిత్తమై యీ బృందాన్ని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము పంపించింది.

యీ ఉత్సవ నిర్వాహకులు కూచిపూడి వంటి నాటక రీతులను సమీక్షించేందుకు చూడడానికి వచ్చినవారికి ఎంతో మేలు కలిగించినవారు కాగలరు అని ఢిల్లీ పత్రికలు తెలియచేశాయి. యీ నృత్యనాటికను అభినందించాయి.

"భాషలో, అభినయంలో, పాటలో నృత్యంలో, సంగీతంలో పూర్తిగా తన్మయత్వం ఏ నాటకంలోనయినా పొందడమూ అంటే అది ఉషా పరిణయ లోనే" అని ఒక దినపత్రిక ప్రకటించింది. మరొకటి యీ కథలో పేర్కొనబడ్డ అనూరాధలు గీడి ఉన్నాయి. వాటిలో చిత్రణలో వైశిష్ట్యం గోచరిస్తుంది యిదే యీ కూచిపూడి శైలిలోని గొప్పతనం అని పేర్కొన్నది

భూమిశిస్తు వ్యవస్థ పునర్నిర్మాణం

రెవెన్యూ పద్దుపై చర్చ సందర్భంగా శాసనసభలో పలువురుసభ్యుల సూచన

(గోలకొండపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు మార్చి 10

భూమిశిస్తువ్యవస్థను పునర్వ్యవస్థీకరించాలని ఆరాయాలపై పన్నువిధించాలని, ఆహారధాన్యాలపై అమ్మకం పన్నువిధించరాదనీ అదనపు ఆదాయ వనరులు సమకూర్చుకోవటానికి మద్యపాననిషేధము రద్దుచేయాలని నేడు శాసనసభలో రెవెన్యూ, అబ్కారీ, జిల్లాపరిపాలన అమ్మకము పన్ను పద్దులపై జరిగిన చర్చలో సూచనలు చేయబడ్డాయి.

పి. రాజగోపాలనాయుడు (స్వ) రెవెన్యూచట్టాలక్రిందున్న రూల్సు తెలంగాణా, ఆంధ్రప్రాంతాల్లో వేరువేరుగా వున్నాయని వాటి ఏకీకరణ చేయాలని కోరారు.

జిల్లాలలో పరిపాలనావ్యవస్థ బాగుపడాలంటే జిల్లాలు తాలూకాపునర్విభజన జరగాలని సూచించారు.

అనిశ్చితమైన నీటి వనరులక్రింద భూములపై సిటివనరులు రద్దుచేయాలని అభ్యర్థించారు.

తెల్లందరపడిపోయిన ఈపరిస్థితుల్లో చెరకుపై పన్నును పెంచటం సమంజసము కాదని మనవిచేశారు.

అనంతనంజీవరెడ్డి (కాం) మెట్టవేసిన చెరువుభూములను హరిజనులు 20-30 సంవత్సరాలుగా సేద్యం చేస్తున్నారు. కాబట్టి వారికి కనీసం పెద్దరికి పట్టాలివ్వాల్సిందని అర్థించారు.

ఎ. వాసుదేవరావు (కాం) బంజరు భూములు అప్పగించినవారికి దొరికాయా అన్న విషయము అనుమానాస్పదమని అన్నారు. 100-200 ఎకరాల చెక్కలున్న చోట ఇప్పుడు సేద్యంచేస్తున్నవారిని తొలగించకుండా సహకారవ్యవసాయం ప్రవేశపెట్టాలని సూచించారు.

రెవెన్యూ కార్యాలయాలలో పని పెరగటము వల్ల అదనపు సిబ్బందిని ఏర్పాటు చేయకపోతే ఈ ప్రభుత్వముమీద అసంతృప్తి ఇంకా పెంగనచ్చని హెచ్చరించారు.

పట్టణంలో నాలుగువేల ఆదాయం వరకూ పన్నూ లేకుండా మినహాయించటం, గ్రామీణప్రాంతాలలో ఎకరం, అరఎకరము పైన పన్ను విధించటం సామ్యవాద (మిగతా చివర పేజీలో)

బడ్జెట్‌పై రాజ్యసభ చర్చలలో టి.టి.కె. కు అభినందనలు

న్యూఢిల్లీ, మార్చి 10

1965-66 భారతబడ్జెట్ పై నేడు రాజ్యసభలో చర్చ ప్రారంభమై ప్పుడు విమర్శకులే కాక అభినందనలే ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారికి అధికంగా అందాయి

చర్చ నాలుగురోజులు కొనసాగుతుంది. కాంగ్రెస్ సభ్యులు ఈ ప్రతిపాదనలపట్ల తమ హర్షాన్ని వెలిబుచ్చుతూ, ఇరవైరోజులు పన్ను తగ్గించి ద్రవ్యోల్బణాన్ని అరికట్టేదుకు ఉద్దేశించబడినవని అభిప్రాయపడ్డారు.

మిగులుబడ్జెటు ప్రతిపాదించినందుకు స్వతంత్రపార్టీ సభ్యులు కూడా ఆర్థికమంత్రిని అభినందించారు.

రాజ్యసభ విధించిన శిక్షపై అప్పీలు హైకోర్టు కొట్టివేత

అల్లాహాబాద్, మార్చి 10

సభాహక్కులకు భంగము కలుగజేసిన నేరానికి ఒకవ్యక్తిని శిక్షించే అధికారం యు. పి. శాసనసభకు ఉన్నదని అల్లాహాబాద్ హైకోర్టు: విజన్ బెంచ్ నేడు తీర్పుచెప్పింది.

గోరఖపూర్‌కు చెందిన పూర్వము సోషలిస్టుపార్టీ కార్యదర్శి కేశవ సింగ్‌కు శాసనసభ విధించిన 7 రోజుల శిక్షపై అతని తరపున హైకోర్టులో దాఖలుచేయబడిన హెబియస్ కార్పస్ పిటీషన్‌కు డివిజన్ బెంచ్ కొట్టివేసింది.

నెహ్రూ పేరునామా

పాఠ్య గ్రంథాలలో చేర్చడానికి ప్రభుత్వనిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 10

కీ॥ శే॥ శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ పేరునామాను ఉపిమయిన పద్ధతిలో నెహ్రూ సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లీషు, జాతీయ విద్యా పరిశోధనల మండలి తయారుచేసి ఆంగ్ల, హిందీ, సాంఘిక శాస్త్రాలకు పాఠ్య గ్రంథాలలో చేర్చడానికి భారత ప్రభుత్వము నిర్ణయించినదని కేంద్ర విద్యామంత్రి శ్రీ యం. సి. చాగ్లా ఇవాళ లోకసభలో ఒక సభ్యుని ప్రశ్నకు యిచ్చిన లిఖిత సమాధానములో తెలియచేశారు.

విజయవాడ పట్టణంలో రాయితీలు శిక్షణ

శ్రీ ముమ్మనేని వెంకట్రాయుడ్యచే

విజయవాడ మార్చి 10

విజయవాడ పట్టణ సెకండ్ క్లాసు ప్రైవేటు డిగ్రీ మేకర్స్ట్రేటు శ్రీ ముమ్మనేని వెంకటాయుడ్యగారు, వందలకొలది మంది రోజువారీ తలనాగాను వారాల చొప్పున కఠినశిక్షలుదుర్నూ పరిమితి రెండిలకు జరిమానాలు విధించారు. మరియు ఒక వ్యభిచారికి నాలుగు వారాల ఖైదుదున్నూ లైసెన్సుపాడకుండా రిక్షాలు తొక్కినందుకు ఆర్డరు చేశారు. రోజంతాన్నున కఠిన శిక్షలు విధించారు.

నేడే కాంగ్రెస్ కేంద్ర పార్లమెంటరీబోర్డు సమావేశం

న్యూఢిల్లీ, మార్చి 10

కేరళపరిస్థితి చర్చించేందుకు కేంద్ర కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు రేపు ఉదయము యిక్కడ సమావేశం కానున్నది.

ఉమ్మడి పరిపాలనాన్ని స్థాపించడంలోనూ కేరళ పరిణామం కాంగ్రెసు పార్టీ యింతకుముందు ఇచ్చిన వాగ్దానానికి కట్టుబడిఉండే విధంగానే పార్లమెంటరీ పార్టీ నిర్ణయాలు జరుగవన్నదని విశ్వసనీయవర్గాల వారు తెలియచున్నది.

స్విడిష్‌లో రాజకీయ పత్రికలన్నింటికి ప్రభుత్వ సహాయం

లండన్, మార్చి 10

స్విడన్‌లో ఏ రాజకీయ పార్టీకు సంబంధించి వార్తాపత్రికలైనా రాష్ట్రప్రభుత్వము సహాయం లభించగలదని ఇక్కడి స్విడిష్ దౌత్యకార్యాలయ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

ఆర్థికపరిస్థితి అధ్వాన్నమయి పడే విధానాలను సూచిస్తే దురు స్విడిష్ ప్రభుత్వం కొంతకాలంక్రితము ఒక కమిటీని నియమించగా ఆ యా రాజకీయ పార్టీలు అనుకూలము దు ఎన్నికలలో సంపాదించిన ఓట్లు ప్రాతిపదికగా అదేవార్తలో వాటికి ధనాన్ని పంచాలని ఈ సంఘం సూచించింది.

కేంద్రోద్యోగులు ఆందోళన నిరసనదీక్ష

పార్లమెంటు భవనంముందు

న్యూఢిల్లీ, మార్చి 10

నాన్‌గజిటెడ్ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు ఆదివారం నేడక్కడ పార్లమెంటు భవనము ముందు ప్రతిపాదన సరళివాన్ని జరిపారు.

కేంద్ర ప్రభుత్వోద్యోగులకు చెల్లించే ఇంటిరాయి, కరువుభత్యం విషయంలో వారిపట్ల అన్యాయం గడిచి మూడ్నాలుగేళ్లుగా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన కమిటీ ఎదుట తమ సమస్యలు ప్రతినిధులు తెలియచేశారు.

శ్రీ పంతంపాపయ్య

హైదరాబాదు కేంద్రచేనేత సహకారసంఘ అధ్యక్షులుగాఎన్నిక

హైదరాబాదు, మార్చి 10

శ్రీ పంతం పాపయ్య, హైదరాబాదు కేంద్ర చేనేత సహకార సంఘ అధ్యక్షుడుగా ఎన్నికైనారు. వరంగల్ జిల్లా పెద్దపెండ్యాల గ్రామంలో 1924వ సంవత్సరమున జన్మించారు. వీరితల్లిదండ్రులు నర్సయ్య, మల్లమ్మ చిన్నప్పటినుండి కులవృత్తికి ఎక్కువ ప్రాధాన్యమిస్తూ వుండేవారు. జీవనోపాధికై షోలాపూర్‌లో వున్న శ్రీ పాపయ్య "క్విట్ ఇండియా" ఉద్యమంలో పాల్గొనటానికై తిరిగి స్వదేశానికి వచ్చి నిజాణమైన తెలంగాణ ప్రజలను మేలుకొల్పటానికై "బుర్రకథ దళం" ద్వారా పర్యటిస్తూ "కష్టజీవి" "అల్లూరిసీతారామరాజు కథల ద్వారా ప్రజలలో చైతన్యాన్నితీసుకొనిరావడానికై కృషిచేశారు. అంతేగాక రజాకార్ "ఉద్యమంలోకూడా బుర్రకథదళంద్వారా అన్ని గ్రామాలలో పర్యటించారు.

పోలీసుయాక్షన్ తరువాత 1948 అక్టోబరు 6వతేదీనాడు పెద్దపెండ్యాల గ్రామములో "చేనేత సహకార సంఘాన్ని" ప్రారంభించినప్పటి నుంచి, నేటివరకు 17 సంవత్సరాలు కార్యదర్శిగా పనిచేయడం వీరిలోని ప్రత్యేకత. ఈ సంఘం ప్రారంభంలో 16 వేల రూపాయలతో ప్రారంభించినది ఇప్పుడు లక్షల రూపాయల ఖరీదుగల బట్టఉత్పత్తి చేస్తూన్నది.

శ్రీ పాపయ్య జిల్లా చేనేత కాంగ్రెసు అధ్యక్షుడు ప్రస్తుతము తెలంగాణా ప్రాంతీయ చేనేత కాంగ్రెసు అధ్యక్షుడు. అంతేగాక ఆంధ్రప్రదేశ్ చేనేతబోర్డులో సభ్యుడేగాక నేత సహకారమిల్లులో డైరెక్టరు. వీరు 1962 లో జరిగిన జనరల్ ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థిగా దరఖాస్తు పెట్టుకున్నారు. జిల్లా కోఆపరేటివ్ బ్యాంకు డైరెక్టరు, కేంద్ర సహకారసంఘంలో డైరెక్టరు గూడా.

భాష దేశ సమైక్యతకు దోహదపడాలి

ప్రధాని శ్రీ శాస్త్రి ఆకాంక్ష

న్యూఢిల్లీ, మార్చి 9

స్వర్గీయ నెహ్రూ గారి హామీలను అమల్లోపెట్టడానికి ప్రభుత్వమార్గాలు అన్వేషించే ప్రయత్నం చేస్తూవుందని, అయినా దేశానికి అందరికితెలిసే భాష ఒకటి వుండాలనేది మనం గహించాలనిన్నరాజ్య సభ లో మాట్లాడుతూ ప్రధానమంత్రి శ్రీలాల్ బహదుర్ శాస్త్రి అన్నారు.

డి. యమ్. కె. నాయకుడు (శ్రీ) అన్నాడురై ప్రకటించిన విధంగా హిందీని ప్రభుత్వంద్వారా ప్రచారం చేయవద్దనే విషయాన్ని గూర్చి తానేమీ చెప్పదలచుకోలేదని, అనధికార సంస్థలద్వారా హిందీ ప్రచారం ముమ్మరంగా సాగాలనే దానిపై తాను పరిశీలిస్తున్నానని శ్రీ శాస్త్రి చెప్పారు.

రాజ్యసభలో నాలుగురోజుల నుండి రాష్ట్రపతి ప్రసంగంపై జరుగుతున్న చర్చను ముగిస్తూ వారు పైవిధంగా సమాధానంగించారు.అతర్వాతకృతజ్ఞతాతీర్మానాన్ని సభఏకగ్రీవంగా ఆమోదించింది.

సుసంఘటితమైన భారతదేశ ఆశయాన్ని ప్రజలు పార్లమెంటుసభ్యులు తమహృదయాల్లోనిర్మించుకొనివుండాలని, భాష అనేది దేశ సమైక్యతకు తోడ్పడాలిగాని, దేశాన్ని ఛిన్నాభిన్నం చేయకూడదని దేశ ఐక్యత ప్రధానమనే విషయాన్ని మనం సదా జ్ఞాపకంపెట్టుకోవాలని ఆయన ప్రజలకు-సభ్యులకు అపీలు చేశారు.

ఏ.పి.సి.సి. ప్రధాన కార్యదర్శి పర్యటన

హైదరాబాదు, మార్చి 9

ఎ. పి. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీనిద్దా రెడ్డిమార్చి15నుండి18వ తేదీవరకు నల్గొండ జిల్లాలో పర్యటిస్తారు.

మార్చి 15 ఉదయం 10 గంటలకు తోడాలోని కార్యకర్తల సమావేశములో, సాయంత్రము 4 గంటలకు సూర్యాపేటలోని కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తారు. మర్నాడు ఉదయం నాగారం సమితికార్యకర్తల సమావేశంలోను సాయంత్రం మోతుకూరు సమితి కార్యకర్తల సమావేశంలోను మాట్లాడుతారు. 17, 18 తేదీలతో ఆలేరు, భోనగిరి, రామన్నపేట నల్గొండలకు వెళ్ళుతారు.

ధాంధ్ర క్రోధి సంవత్సర ఫాల్గున శుద్ధ అష్టమి ఉ-10-26 మృగశిర సా 4-36 రా వ 12-29 మొ; 1-59 వరకు

(శాలివాహన శకము: 20-12-1886)
11-3-1965 గురువారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

11-3-1965
గురువారము

పెకింగ్ భక్తుల నిర్బంధము

—:o:—

పెకింగ్ భక్తులయిన అతివాద కమ్యూనిస్టులను నిర్బంధము నుండి వదిలిపెట్టవలెనని మితవాద కమ్యూనిస్టులు మరికొందరు వాదించుచున్నారు. మన రాష్ట్ర శాసన సభలోను, అతివాద కమ్యూనిస్టుల నిర్బంధమును గూర్చి రెండు గంటల పాటు చర్చ జరిగినది; రెండు గంటల పాటు జరిగిన యీ చర్చలో మితవాద కమ్యూనిస్టులు మరికొందరు పెకింగ్ భక్తులను జైళ్ళనుండి విడిచిపెట్టవలెనని వాదించినప్పటికిని మన దేశ భద్రతకు కమ్యూనిస్టుచైనా నుండి యేర్పడిన ప్రమాదమును మాత్రము గుర్తించకుండా ఊరుకొనలేదు; యిది కొంత వరకు సంతృప్తిని కలిగించెడి విషయము. అతివాద కమ్యూనిస్టుల అగ్ర నాయకుడు కామరేడు నంబూద్రిపాద్ గూడ కేరళలో పత్రికా విలేఖరులతో మాట్లాడుచు కమ్యూనిస్టుచైనా యికముందు మన దేశముమీద దురాక్రమణ చేయదని చెప్పలేనని అన్నాడు; అంటే భారత భూభాగాల మీద యికముందు కమ్యూనిస్టుచైనా దురాక్రమణ చేయదను విశ్వాసముగాని; కమ్యూనిస్టుచైనా పాలకుల దురాక్రమణ బుద్ధిలో మార్పు వచ్చినదను నమ్మకముగాని కామరేడ్ నంబూద్రిపాద్ గారికి గూడ లేవన్న మాట. కమ్యూనిస్టుచైనా చాల తప్పులు చేయుచున్నదని గూడ కామరేడు నంబూద్రిపాద్ పత్రికా విలేఖరులతో మాట్లాడుచు తెలిపినాడు; అయితే కమ్యూనిస్టు చైనాను గురించి కామరేడు నంబూద్రిపాద్ వెల్లడించిన యీ అభిప్రాయాలతో ఆయన సహచరులందరును యేకీభవించుచున్నారని చెప్పలేము.

పెకింగ్ భక్తుల ప్రముఖ నాయకుడు కామరేడు నంబూద్రిపాద్‌కే కమ్యూనిస్టు చైనా యికముందు భారత దేశపు భూభాగాలమీద దురాక్రమణ చేయదను విశ్వాసము లేనప్పుడు భారత ప్రజలుగాని, భారత ప్రభుత్వముగాని పెకింగ్ పాలకుల యుద్ధోన్మాదమును, దురాక్రమణ బుద్ధిని, విస్తరణ తత్వమును సహించి కూర్చొనడముసాధ్యముగానిపని. కమ్యూనిస్టుచైనా యింతకుముందు ఒకసారి భారత దేశపు భూభాగాల మీద పెద్ద యెత్తున దాడిచేసి కొన్ని వేల చదరపు మైళ్ల ప్రాంతమును దురాక్రమణ చేసినది; యీదురాక్రమణ యింకను కొనసాగుచున్నది; మన ఉత్తర సరిహద్దుల మీద కమ్యూనిస్టు చైనా ప్రమాదము రోజురోజుకు తీవ్రమగుచున్నది. కమ్యూనిస్టు చైనా భారతదేశానికి వ్యతిరేకముగా పన్నుచున్న కుట్రలకు సంబంధించిన సమగ్ర సమాచారము, పెకింగ్ కుట్రల అమలును పరచడానికి భారత దేశములో పని చేయుచున్న పంచమాంగదళాలను గురించిన అన్ని వివరాలు భారత ప్రభుత్వపు అధీనములో నున్నవి; పెకింగ్ ఆదేశాలకు, విధానాలకు అనుగుణముగా యిక్కడి అతివాద కమ్యూనిస్టులు జరుపుచున్న జాతీయ వ్యతిరేక కార్యక్రమాలనుగూర్చి, హింసాత్మక విధానాలద్వారా ప్రజాస్వామిక ప్రభుత్వమును పడగొట్టడానికి పెకింగ్ భక్తులు చేయుచున్న ప్రయత్నాలను గురించి అన్ని విషయాలను, తగినన్ని సాక్ష్యాధారాలను భారత ప్రభుత్వము సేకరించినది. మొన్న మన రాష్ట్ర శాసన సభలో మాట్లాడుచు ముఖ్యమంత్రిగారు తెలిపినట్లుజాతీయ భద్రతా కారణాలదృష్ట్యా యీ సమాచారమును, సాక్ష్యాధారాలను బహిరంగ పరచడానికి వీలులేదు.

ఇకముందు కమ్యూనిస్టు చైనా మన దేశముమీద దురాక్రమణ చేయదని చెప్పలేనని కామరేడు నంబూద్రిపాద్ యీ రోజు అంటున్నాడు. కానిరెండు సంవత్సరాలకిందట మన దేశపు ఉత్తర సరిహద్దులలో కమ్యూనిస్టుచైనా పెద్ద యెత్తున దురాక్రమణజరుపుచున్నపుడు చైనా వంటి ఒక సోషలిస్టుదేశము ఇతర దేశాలమీద దురాక్రమణ చేయనేచేయదని, భారత దేశపు "బూర్జువా" ప్రభుత్వమే అబద్ధాలు మాట్లాడుచున్నదనియీ అతివాద కమ్యూనిస్టులు మొండిగా వాదించినారు. అతివాద కమ్యూనిస్టుల దేశ వ్యతిరేకతను, విదేశాభిమానమును వివరించడానికి రహస్యమైన సమాచార మేదీ అక్కరలేదు; బహిరంగముగానే అతివాద కమ్యూనిస్టులు జరుపుచున్న అనేకచర్యలు, మాట్లాడుతున్న మాటలు వారి జాతివిద్రోహాన్ని చాటి చెప్పుచున్నవి. మొన్నటి కేరళ యెన్నికలలో అతివాద కమ్యూనిస్టులు సంపాదించిన స్థానాలు వారి పలుకుబడికి నిదర్శనమను వాదన అర్థరహితమైనది; మొన్నటికమ్యూనిస్టుల గెలుపుకు అనేకఅంశాలు కారణమైనవి; కొన్ని కమ్యూనిస్టు వ్యతిరేకశక్తులు గూడ అతివాద కమ్యూనిస్టులను బలపరచినవి. పెకింగు భక్తులయిన అతివాద కమ్యూనిస్టుల చరిత్రను జాగ్రత్తగా అన్నికోణాలనుండి పరిశీలించినప్పుడు వారి నిర్బంధము సమంజసమైనదను అభిప్రాయం మరింత బలపడగలదు.

స్వదేశానికి పాక్ అధ్యక్షుడు ఆయూబ్ ఖాన్ రాక

కరాచీ, మార్చి 10

కమ్యూనిస్టు చైనాలో ఏడురోజుల పాటు పర్యటించి వచ్చిన పాకిస్తాన్ అధ్యక్షుడు ఆయూబ్ ఖాన్ తమ పర్యటన నిస్సందేహంగా ఉభయ దేశాల స్నేహ సంబంధాల ఇనుమడించుటకు తోడ్పడినదనారూరు.

చైనా నాయకులు కాశ్మీర్ వివాదం విషయమై తమ వైఖరిని స్పష్టం చేశారని ఇండియా-పాకిస్తాన్‌లు కాశ్మీర్ ప్రజలకు ఇచ్చిన హామీని అనుసరించి వారి అభిప్రాయానుగుణంగా ఈ సమస్యను సత్వరమే పరిష్కరించాలని కోరుతున్నారని ఆయూబ్ ఖాన్ తెలిపారు.

ఆయూబ్ ఖాన్ వెంట ఈ పర్యటనలో పాక్ విదేశాంగమంత్రి జెడ్. ఎ. భుట్టో కలరు.

భారత ప్రధానికి, కెన్నెత్ కౌండాకు గౌరవబిరుద ప్రదానాలు

లైస్టన్ (దక్షిణ ఇంగ్లండ్)
మార్చి 10

ససెక్స్‌యూనివర్సిటీవారు భారత ప్రధాని శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రికి, జాంబియాఅధ్యక్షుడు కెన్నెత్ కౌండా, డాక్టరాఫ్ లాస్ గౌరవపట్టం అందజేయదలిచారు. జూన్‌లో జరిగే కామన్వెల్తు ప్రధానుల సమావేశము నిమిత్తం వారు లండన్ వచ్చినప్పుడు ఈ గౌరవపట్టాలు ఇవ్వబడుతాయి.

కేంద్ర ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం

చర్చకు మార్చి 15 వ తేదీని నిర్ణయిస్తూ సభాపతి ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 10

కేంద్ర మంత్రి మండలిపై విశ్వాసరాహిత్యాన్ని వెల్లడిస్తూ నేడు లోకసభలో ప్రతిపక్షాలు తెచ్చిన ఒక ప్రతిపాదన ప్రవేశపెట్టడానికి అనుమతించ బడింది. ఈ అవిశ్వాస తీర్మానప్రతిపాదనను 50 మంది ప్రతిపక్షాలవారు బలపరిచారు.

ఈ విశ్వాస రాహిత్య ప్రతిపాదన ప్రజాసోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ ఎస్. ఎస్. ద్వివేదీ పేరిట నోటిను ఇవ్వబడింది.

ప్రధానమంత్రిని ప్రతిపక్షాల నాయకులను సంప్రదించి ఈ అవిశ్వాస తీర్మానముపై చర్చకు తేదీని నిర్ణయిస్తానని స్పీకర్ సర్దార్ హుకుంసింగు ప్రకటించారు. మంత్రి మండలి పైవిశ్వాస రాహిత్యాన్ని ప్రకటిస్తూ మరిమూడు ప్రతిపాదనలుకూడా తనకు చేరాయని శ్రీ ద్వివేదీ ప్రతిపాదన ఆమోదింపబడిందిగనుక మిగిలిన ప్రతిపాదనలకు నోటీసులు ఇచ్చినవారిపేర్లు ఇతర వివరాలు తాను ప్రకటించదలుచుకోలేదని స్పీకర్ అన్నారు.

ప్రధాని శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి అధికారం స్వీకరించిన పిమ్మట యిది రెండో విశ్వాస రాహిత్య తీర్మానము. గత ఆగస్టులో ప్రతిపాదింపబడిన మొదటి అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. అప్పట్లో ఆ అవిశ్వాస తీర్మానాన్ని స్వతంత్రపార్టీవారు బలపరచలేదు. ఈసారి అలా కాకుండా అన్ని ప్రతిపక్షాలవారూ ఈ అవిశ్వాస తీర్మానాన్ని బలపరిచారు.

శ్రీ ద్వివేదీ ప్రతిపాదించినఅవిశ్వాస తీర్మానానికి హేతువులుగా ఈ దిగువ అంశాలు చూపబడ్డాయి:

(1) ఒరిస్సాలోను అనేక యితర రాష్ట్రాలలోను అధికారములో వున్నవారు తమ అధికారాన్ని దుర్వినియోగం చేయకుండా గట్టి చర్యలు తీసుకొని ఉత్తమ పరిపాలనా స్థాయిని నిలుపడంలో ప్రభుత్వం వైఫల్యము చెందింది. (2) జాతీయ ప్రయోజనాలకన్న పార్టీ ప్రయోజనాలకు ప్రాధాన్యం యివ్వడమువల్లను. అధికారదుర్వినియోగం చేసిన వారినికూడా మరుగుపరచప్రయత్నించడమువల్లను, రాజ్యాంగబద్ధమైన ప్రభుత్వము అంతే పవగింపు కల్గించడం జరిగింది.

శ్రీ ద్వివేదీ ప్రతిపాదన ఆమోదించబడిందని స్పీకర్ ప్రకటించిన అనంతరం కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ హెచ్ ఎన్. ముఖర్జీ లేచి కమ్యూనిస్టుల నిర్బంధాలు, అధికధరల సమస్యలు మున్నగు ఇతర హేతువులవల్ల అవిశ్వాసతీర్మానాలు ప్రతిపాదించినవారు కూడా ఉన్నారు. కాబట్టి ఆహేతువుల్ని కూడా చర్చలో ప్రస్తావించడానికి అవకాశాలు కల్పించాలనికోరారు. తర్వాత ఆచార్య ఎన్.జి.రంగా మాట్లాడుతూ ఇతర అవిశ్వాస ప్రతిపాదనల్ని కనీసం చదువవలసిందని కోరారు. ఒక ప్రతిపాదన చదివినప్పుడు అది ఆమోదింపబడనప్పుడు రెండోది చదువవచ్చునుగాని ఒకటి ఆమోదింపబడిన తర్వాత రెండో ప్రతిపాదన చదువవలసిన అవసరత లేదని పేర్కొన్నారు.

అనంతరం సభాపతి ప్రధానితోను, ప్రతిపక్షాల వారితోను సంప్రదించి అవిశ్వాస తీర్మానంచర్చకై మార్చి15వ తేదీ సోమవారం నిర్ణయించబడినట్లు ప్రకటించారు. బహుశా ఈచర్చ మంగళవారంనాటికి కూడా విస్తరించవచ్చు.

.....

అంజుమన్ తరఖ్ఖీ ఉర్దూవారి బెదరింపు

హైదరాబాద్, మార్చి 10

ద్వితీయ అధికారభాషగా రాష్ట్రములో ఉర్దూకు శాసనప్రతిపత్తి లభించనట్లయితే "మాహక్కులే" సాధనకు అవసరమైన చర్యలు గైకొనగలమని "అంజుమన్ తరఖ్ఖీ ఉర్దూ" కార్యదర్శి హబీబుర్ రెహమాన్ ఒక ప్రకటనలో బెదిరించారు.

తెలుగు అధికారభాషగా గుర్తించేందుకు జూలైలో శాసనసభలో ఒక బిల్లు కూడా ప్రతిపాదించబడనున్నట్లు ముఖ్యమంత్రి స్పష్టీకరించిన దృష్ట్యా ఉర్దూ వారందరూ సభాలంలో మేల్కొని, ఉర్దూను ద్వితీయ అధికారభాషగా గుర్తింపచేసేందుకు ప్రభుత్వాన్ని ఒప్పించే కృషి చేయాలని రెహమాన్ పేర్కొన్నారు.

....—

పాశ్చాత్య 'ఇజాలు' మనకుపాతవే

శ్రీ భీమన్న అభిభాషణ

హైదరాబాదు, మార్చి 10

"ఈనాడు అతి ఆధునికమైనవని మనం భ్రమిస్తున్న ఎగ్జిస్టెన్షియలిజం, సర్రియలిజం మొదలైన పాశ్చాత్య రచనావిధానాలు వాస్తవానికి మనకు కొత్తవికావు అని భారతీయతత్వసిద్ధాంతాలలో ప్రస్ఫుటమైవున్న కర్మవాదం మొదలైనవాటి అపరిపక్వ రూపాలు మాత్రమే పాశ్చాత్య వ్యామోహంలోపడి ఈనాడు అనుకరణలపైనా, అనుకరణలపైనా కృషి లగ్నం చేస్తున్నాము. ఇటువంటి పరిస్థితులలో స్వతంత్ర రచనలు రావడం ఎంతైనా అవసరం" అని శ్రీ లోయి భీమన్న 'కైహింద్' నాటక రచయిత శ్రీ కొలఁబూరికి సుఖేలానికేతన్ ఇరిపిన సన్మాన సభలో ప్రసంగిస్తూ చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమాచార పౌరసంబంధాలశాఖ ఇటీవల నిర్వహించిన నాటక పోటీలలో ద్వితీయ బహుమతి పొందిన నాటకకర్త శ్రీ కొలఁబూరికి నగరంలోని సుఖేలానికేతన్, శ్రీ నంబూరి శ్రీనివాసరావు అధ్యక్షతన ఈ నెల 4వ తేదీన సన్మానము జరిపింది.

శ్రీ బి. రామదాసు, శ్రీ ఈటూరి లక్ష్మణరావు, శ్రీ ఎస్. పి. రావు, శ్రీ బి. రామకృష్ణ, శ్రీ మిక్కిలి సుందరరావు ప్రభృతులు ప్రసంగించారు. సుఖేలానికేతన్ కోశాధికారి శ్రీ ఎస్. వి. విమణరావు వందన సమర్పణచేశారు.

ఆంధ్ర, పుదుచ్చేరి బిల్లులకు రాష్ట్రపతి ఆమోదం

న్యూఢిల్లీ, మార్చి 10

భారతీయ భాగస్వామ్య (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు 1964కూ, మంత్రులూ, శాసనసభా సభ్యుల జీతాలను నిర్ణయించే 8 పుదుచ్చేరి కేంద్ర పాలిత ప్రాంత బిల్లులకూ రాష్ట్రపతి ఆమోదము లభించింది.

1956 సంవత్సరపు రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టం నిబంధనల కింద, 1959వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్, మద్రాస్ రాష్ట్రాల (సరిహద్దులమార్పు) చట్టం కింద కొన్ని వ్యాపార సంస్థల వ్యాపార కేంద్రాలు ఒక రాష్ట్రము నుంచి మరో రాష్ట్రానికి బదిలీ అయినందున ఆంధ్రప్రదేశ్ వ్యాపారసంస్థల రిజిష్టరును సవరించడానికి యీబిల్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అధికారమిస్తుంది.

—....

బియ్యపు వాగెన్ లూటీ ప్రయత్నం

నాగపూరువద్ద కాల్పులలో ఒకని మృతి

నాగపూర్, మార్చి 10

తిలక్ ఘాట్ రోడ్ బ్రిడ్జి సమీపాన నిలుపబడి ఉన్న బియ్యపు రైల్వే వాగన్‌ను పరిమాదికలిని దోచుకునే ప్రయత్నములో ఉండగా రైల్వేరక్షక దళమువారు నిన్న సాయంత్రము కాల్పులు జరిపారు. ఈ కాల్పులలో ఒకరు చనిపోయారు.

చనిపోయిన వ్యక్తి బొంబాయిలో అసాంఘిక వ్యక్తిగా పేరు పొందిన అక్కడినుండి వెళ్ళగొట్ట బడినవాడని పోలీసు వర్గాలవారు చెబుతున్నారు.

మరో ఇద్దర్ని పోలీసులు అరెస్టు చేశారు.

పౌష్టికాహార యూనిట్ కృషి

హైదరాబాద్, మార్చి 10

మెదక్ జిల్లాలో జాళ్ళపట్టి, చిత్కుల్ గ్రామాలు గుంటూరు జిల్లాలో యిప్పూరుపాలెం, చినగంజాం గ్రామాలు, కరీంనగర్ జిల్లాలో ఐతలపల్లి, ఆదిలాబాదు జిల్లాలో ధోనబాని, కరీంనగర్ జిల్లాలో వెదురగట్టి, ఆదిలాబాదుజిల్లాలో హాజిపూర్, కర్నూలు జిల్లాలో రెండు గ్రామాలలో సూ ప్రాంతీయ పౌష్టికాహార యూనిటు పరిశోధన కార్యక్రమాలు నిర్వహింపబడ్డాయి.

హైదరాబాదు యూనిటువారు మెదక్ జిల్లా పట్టంచెర్వు బ్లాకులో మరొకసారి మదింపుచేసే నిమిత్తము ఆహార పరిశోధనలను కొనసాగించారు గుంటూరు ప్రాంతీయ పౌష్టికాహార యూనిటువారుఅప్లయిడ్ న్యూట్రిషన్ కార్యక్రమం క్రింద బాపట్ల తాలూకాలో ఆహార సర్వేలను కొనసాగించారు. వరంగల్లులోని ప్రాంతీయ పౌష్టికాహార యూనిటు కరీంనగర్, ఆదిలాబాదు జిల్లాల్లో పౌష్టికాహార సర్వేలను నిర్వహించాయి. కర్నూలులోని ప్రాంతీయ పౌష్టికాహార ఆరోగ్య శాఖాధికారి పాఠశాల విద్యార్థులలో పౌష్టికాహార సరేలను గావించి, పిల్లలకు పాలు పట్టి పోషించే కేంద్రాలను తనిఖీ చేశారు.

మూడు రకాల బియ్యాన్ని - కొత్తగా కోతకోసిన పంట బియ్యాన్ని మిల్లు ఆడిన బియ్యాన్ని, దంపుడు బియ్యాన్ని - పౌష్టికాహార పరిశోధక లేబొరేటరీలో పరిశోధించడం జరిగింది.

—....

కేరళ అసెంబ్లీకి ఎన్నికైన అతివాద కమ్యూనిస్టులు

విడుదల చేయాలని ప్రభుత్వానికి ఆరుగురు ఎం. పి. ల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 10

కేరళ శాసనసభకు యెన్నికయిన అతివాద కమ్యూనిస్టు డిటెన్యూలనిపిడలచేయాలని విచారణ జరిపించకుండా వారిని జైళ్ళలో ఉంచడము సమంజసం కాదని తరుగురుపార్లమెంటు సభ్యులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

శాసన సభకు యెన్నికయిన యీ కమ్యూనిస్టులకు ప్రజాస్వామిక నిర్మాణంలో పాల్గొనే అవకాశాన్నివ్వాలని లేనిచో ప్రజాస్వామ్యాన్ని కేవలము బూటకంగా మార్చినట్లవుతుందనారు వీరు. ఈ ప్రకటన చేసినవారు ఎన్. సి. చటర్జీ, డాక్టర్ ఎం. ఎస్. ఆణే, బి. పి. మౌర్యా, బి. మహతో, బి. సింగ్, ఉటియా దినేన్ భట్టాచార్య.

1962 63లో సహకారరంగ అభివృద్ధి సమీక్ష

బొంబాయి, మార్చి 10

1962-63లో అంతకు క్రితం సంవత్సరముకన్నా సహకార సంఘాల నిర్మాణంలో ప్రగతి మందగించిగా సాగింది.

సమీక్షా కాలంలో మనదేశములో పనిచేసే అన్నిరకాల సహకారసంఘాల సంఖ్య 841841 నుండి 846174కు పెరిగింది. అనగా ఈ పెరుగుదల అభివృద్ధి 1.8 శాతం మాత్రమే ఉన్నది. 1961-62లో సహకార సంఘాల పెరుగుదల 2.8 శాతం ఉండెను.

1962-63లో ఈ అభివృద్ధి కొద్దిగా కన్పించడానికి కారణ, వివిధ రాష్ట్రప్రభుత్వాలు లాభసాటిగా లేనిసహకార సంఘాల రద్దుచేయడమే. 1963 జూన్ నాటికి ప్రాథమిక సహకార సంఘాల సంఖ్య 415.69 లక్షలుండెను. ఇది 1962 జూన్ వరకున్న ప్రాథమిక సహకార సంఘాలకన్నా 37.84 లక్షలు అధికం.

అన్నిరకాల సహకార సంఘాల పెట్టుబడి మరియు నిర్వహణద్రవ్యము 1963 జూన్‌నాటికి వరుసగా 429 08 కోట్లు మరియు రు.17169.04కోట్లకు పెరిగింది. 1962 జూన్ నాటికి పెట్టుబడిద్రవ్యం రు. 366 99 కోట్లు నిర్వహణద్రవ్యము రు. 1534.78 కోట్లు ఉండెను. ఈ సమీక్షా కాలంలో సహకార సంఘాలు ఇచ్చిన ఋణాలు రు. 495.89 కోట్లు ఇది అంతకుముందు సంవత్సరంకన్నా రు. 49 97 కోట్లు అధిక్యాన్ని చూపుతున్నది. 1962-63 లో వ్యవసాయ పరపతి సంఘాలధిక ప్రగతిని సాధించాయి.

—....

జాన్‌వద్ద భారతీయకళా ప్రదర్శన

జాన్, మార్చి 9

భారతీయ సాగరికత, ప్రాచీన సంస్కృతి, శిల్పసంపదలను చక్కగా వివరించే ప్రదర్శనం ఒకటి ఇటీవలనే పశ్చిమజర్మనీ రాజధాని బాన్‌నగరం సమీపంలోని 'బాడ్‌గోడెస్‌బర్గ్' లో భారతీయ దౌత్య కార్యాలయంవారు ఏర్పాటుచేశారు. పశ్చిమజర్మనీ ప్రజలకు భారతీయజన జీవనవిధానాన్ని, భారతదేశపు ప్రాచీన కళా సౌన్నత్యాన్ని విశదపరచడమే యీ ప్రదర్శనలక్ష్యం.

అన్ని వర్గాలకుచెందిన ప్రజలెందరో యీ ప్రదర్శనాన్ని తిలకించారు. భారత చేతికళల నిశిష్టతనూ, గంధపు చెక్కలతో తయారయిన బొమ్మల అందచందాలనూ, ఇతర అలంకార వస్తువులనూ చూచి పశ్చిమ జర్మనీ ప్రజలు ఎంతో ఆనందించారు, అభినందించారు.

... —

ఆర్.టి.సి.ఫిబ్రవరి నెలఆదాయం

హైదరాబాద్, మార్చి 10

ఆంధ్రప్రదేశ్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్‌కు గత ఫిబ్రవరి నెలలో రు.98లక్షల ఆదాయం వచ్చింది. ఇంతవరకు కార్పొరేషన్‌కు ఏ నెలలోను ఇంత ఆదాయంలేదు.

ఆర్.టి.సి. చైర్మన్ శ్రీ వి.బి. రాజు ఈ సమాచారాన్ని తెలుపుతూ ప్రకటం నెలలో 80 రోజులున్నట్లయితే ఈ ఆదాయము కోటి రూపాయలకు అందుకునేదన్నారు. ఆర్.టి.సి. ఆదాయము పెరుగుతున్నందుకు వీరు ఆఫీసర్లను ఇతర పనివారలను ప్రశంసించారు.

గ్రామోద్యోగుల తొలగింపు ఉండదు

1968 వరకూ జీతాల పునఃపరిశీలనకూడా ఉండదని రెవెన్యూ మంత్రి శ్రీరామచంద్రారెడ్డి వివరణ

(గోలకొండ పత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 10

ఉన్నితన్ కమిటి నివేదికను పరిశీలించి గ్రామోద్యోగ సంఘాల ప్రతినిధులతో సంప్రదించినమీదట గ్రామోద్యోగులెవ్వరినీ తగ్గించరాదని ప్రభుత్వం నిర్ణయించినట్లు కొత్తవారిని నియమించే సమయంలో అంతకుముందా పదవిలోఉన్న వ్యక్తికి దగ్గరిసంబంధీకులకు పదవిలభించేసే అంశం పరిశీలింపబడుతుందని 1968 సంవత్సరం వరకూ గ్రామోద్యోగుల జీతాలపునః పరిశీలనను ప్రభుత్వం చేపట్టదలుచుకోలేదని రాష్ట్ర రెవెన్యూమంత్రి శ్రీనూకల రామచంద్రారెడ్డి తెలియజేశారు.

పట్టాదారు పాస్‌పుస్తకము పద్ధతి సక్రమంగా అమలుజరగటంలేదు కాబట్టి నిర్బంధంగా ప్రవేశపెట్టాలనే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని కూడా రెవెన్యూశాఖా మాత్యులు వెల్లడించారు.

9 కోట్ల 24 లక్షల 14 వేలరూపాయల రెవెన్యూశాఖ పద్దును నిన్న శాసనసభలో ప్రవేశపెడుతూ ఈసారి బుక్ విధానము నిర్వహించే శాసనపూర్వకమైన బాధ్యతను రెవెన్యూఅధికారులపైన పట్టాదారులపైనా మోపితేనేగాని ఈఆశయాన్ని సంపూర్ణంగా సాధించటానికి వీలుపడదనే అభిప్రాయాన్ని మంత్రి వ్యక్తంచేశారు.

మొత్తం రైత్వే వివిధ రాబడుల క్రింద 1964-65 సవరించిన అంచనాల ప్రకారం రు. 19.50 కోట్లు రాగలదని 1965-66 అంచనాలు కూడా అంతేనని తెలియచేశారు. అక్రమంగా నీటి పారుదల జరిపేవారిపై పెనాల్టీలు ఎక్కువగావున్నాయన్న ఫిర్యాదులను పరిశీలించినమీదట వాటిని తగ్గిస్తూ ఆదేశాలిచ్చామని మంత్రి చెప్పారు.

సైనికులకు బంజరు భూములిచ్చే వరకూ ఆభూమికేటాయింపుపైఉన్న నిషేధాన్ని వారికోసము చాలినంత భూమిని ప్రత్యేకించి పురాలవే నిబంధనలకు లోబడి ఎత్తివేయాలనే నిర్ణయాన్ని మంత్రి ప్రకటించారు.

1956 ఆంధ్ర కౌలుదారీ చట్టము క్రింద లభ్యమైన కౌలుదారీ హక్కుల రక్షణ కాలపరిమితిని పెంచటానికి, చట్టంలోని నిబంధనల నుల్లంఘించి జరిపిన అన్యాయాంశాలనుచెల్లుబడిచేయాలిందిగాకోరుతూ దరఖాస్తుబదాఖలు చేసుకోవటంకోసం ఉన్న కాలపరిమితిని పెంచటానికి ప్రభుత్వం ఈ సమావేశంలోనే ప్రతిపాదిస్తున్నదని శ్రీ రామచంద్రారెడ్డి సూచించారు.

తెలంగాణాలోని 950 జాగీర్లలోని 870 జాగీర్ల విషయములో కమ్యుటేషన్ పైకం నిర్ణయించబడిందని, మిగతావాటి విషయంలోకూడా తుది అవార్డులు జారీ చేయటానికి అవసరమైన చర్యలు తీసుకోబడుతున్నాయని మంత్రి స్పష్టం చేశారు.

ఇంట నగరాల సర్వేపూర్తిచేయబడిందని మంత్రి వెల్లడించారు.

అమ్మకంపన్ను నుంచి వచ్చే రాబడి 1965 - 66 లో 22 కోట్లు ఇవుతుందని ఇది ఇటీవలిసంవత్సరాలలో భూమిశిస్తుపై రాబడికంటె అధికం కావటం ఇదే ప్రథమం అని ఆయన వెల్లడించారు.

పద్దుపై చర్చ

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య (ఇం) రెవెన్యూపద్దుపై చర్చనుప్రారంభిస్తూ బ్రాండీ విస్కీలు జాగండని ఒక పక్క ప్రకటనలను పత్రికలలో అనుమతిస్తూ, రెండో పక్క కొంత మదినీరా జాగుమంటూ, సారా, కల్లు మాత్రం త్రాగవద్దనిఅంటే మద్యపాన నిషేధం ఎలా అమలు జరుగుతుంది అని ప్రశ్నించారు.

మొత్తం 20 జిల్లాలలో నిషేధము అమలు జరపండి లేకపోతే మొత్తము అన్ని జిల్లాల్లో ఉపసంహరించండి అని సలహా యిచ్చారు,

బ్యా

సెంట్రల్ రైల్వే-టెండర్ నోటీసు

